నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023



**విజయీభవ** శుక్రవారం సీఎం కేసీఆర్ నుంచి బీ ఫాం అందుకుంటున్న సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



## అభివృద్ధిని వివరిస్తూ..

# ఆప్యాయంగా పలుకరిస్తూ..

**ఎన్నికల ప్రచారంలో** బీఆర్ఎస్ అభ్యర్థుల దూకుడు కొనసాగుతున్నది. నియోజకవర్గంలో డివిజన్ల వారీగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. అభ్యర్థులకు అడుగడుగునా డప్పు చప్పుళ్లు, బతుకమ్మ ఆటలు, పూల వర్షంతో సాదరస్వాగతం పలుకుతున్నారు. మహిళలు మంగళహారతులు పట్టి, నుదుటన కుంకుమ తిలకం దిద్ది శాలువాలు, పూలమాలలతో ఘనస్వాగతం పలుకుతున్నారు. అభ్యర్థులు కూడా పదేండ్లలో జరిగిన అభివృద్ధి వివరిస్తూ.. ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ.. ఆప్యాయంగా పలుకరిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ కండ్ల ఎదుటే ఉన్నాయని, మీ బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేమని అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**- సిటీబ్యూరో, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ )**

బీఆర్ఎస్ అభ్యర్థుల పాదయాత్రకు నీరాజనం

పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారం

బతుకమ్మ, డప్పు చప్పుళ్లు, పూలవర్షం కురిపిస్తూ అభ్యర్థులకు సాదర స్వాగతం III

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నిజాంపేట్ బీజేపీ నాయకులు

నవంబర్ 10 తరువాత **ఓటరు స్లిప్‌లు** గ్రేటర్ ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ I

మద్యం విక్రయాలు **ప్రైవేటు ఈవెంట్లపై నిఘా** ఆబ్కారీ, పోలీసులతో చెక్ పోస్టులు సీపీ స్టీఫెన్ రవీంద్ర II

**రేపు సద్దుల బతుకమ్మ** ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు III







